విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 19 ఏప్రిల్ 2024 8పేజీలు

మొదటి రోజు 16 నామినేషన్లు

పార్లమెంటుకు ఒకటి, అసెంబ్లీకి 15

విశాలాంధ్ర-తిరుపతి: సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన మొదటి రోజైన గురువారం తిరుపతి జిల్లాలో మొత్తం 16 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. తిరుపతి పార్లమెంటుకు విజయకుమార్ (లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ) నామినేషను దాఖలు చేశారు. ఇక అసెంబ్లీలకు సంబంధించి సూళ్లూరుపేట నుంచి కిలివేటి సంజీవయ్య (వైసీపీ). ఒక సెట్... వెంకటగిరి నుంచి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి (వైసీపీ) ఒక సెట్ ... చంద్రగిరి నుంచి పులివర్తి వెంకటమణి ప్రసాద్ (టీడీపీ) ఒక సెట్... తిరుపతి నుంచి భూమన అభినయ్ రెడ్డి (వైసీపీ) రెండు సెట్లు... పెంచల ప్రసాద్, ఆర్.కృష్ణచైతన్య, బండ్ల చంద్రశేఖర్, బి.నవీన్, పాపిరెడ్డిగారి సోముశేఖర్ రెడ్డి, సోదిశెట్టి శేఖర్ స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. ఇక శ్రీకాళహస్తి నుంచి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి (టీడీపీ) రెండు సెట్లు, బొజ్జల రిషితారెడ్డి (టీడీపీ) రెండు సెట్లు... కె.దినద్ బాబు (బీసీవైపీ) ఒక సెట్... సత్యవేడు నుంచి నూకతోటి రాజేష్ (వైసీపీ) ఒక సెట్... బాలగురవం బాబు (కాంగ్రెస్) ఒక సెట్ వంతున నామినేషన్ దాఖలు చేశారు. కాగా మొదటి రోజున గూడూరు అసెంబ్లీ స్థానం నుంచి ఎవరూ నామినేషన్ దాఖలు చేయలేదు. ఇక పార్టీల వారీగా పరిశీలిస్తే...

2

కనీస సౌకర్యాలే ప్రథమ ప్రాధాన్యత

– తిరుపతి సీపీఐ అభ్యర్థి పి.మురళి

ఇండియా కూటమి బలపరిచిన సిపిఐ పార్టీ అభ్యర్థి పి. మురళిని గెలిపించాలని ప్రగతి నగర్. లెనిన్ నగర్.గరుడాద్రి నగర్. కైకాల చెరువు ప్రాంతంలో నివాసం ఉన్నవారికి కనీస వసతుల సాధనకై సమస్యల పరిష్కారానికై అభివృద్ధికై మురళి గారిని ఆదరించాలని ఆశీర్వదించాలని ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఐ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. వారి వెంట స్థానిక ప్రజలు కాలనీ కమిటీల నాయకులు మురళి గారితో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇండియా కూటమి బలపరిచిన సిపిఐ పార్టీ అభ్యర్థి పి మురళి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకోవడం జరిగింది.

వివరాలు మెయిన్‌లో

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరణ - 29న నామినేషన్ల ఉపసంహరణ

వచ్చే నెల 13న పోలింగ్ : కలెక్టరు ప్రవీణ్‌కుమార్

విశాలాంధ్ర-తిరుపతి: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తిరుపతి కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. తిరుపతి కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో గురువారం ఆయన ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ తో కలసి మీడియాతో మాట్లాడారు. సాధారణ ఎన్నికలు-2024కు గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన వేళ ఈ నెల 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చున్నారు. భారత ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ ఫారం-1 అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రదర్శిస్తున్నట్లు తెలియజే శారు. 26వ తేదీన నామినేషన్ల పరిశీలన... 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. 29వ తేదీ సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. మే 13న ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలో తిరుపతి పార్లమెంటు(23)తో పాటు గూడూరు (120), సూళ్లూరుపేట (121), వెంకటగిరి (122), చంద్రగిరి(166), తిరుపతి (167), శ్రీకాళహస్తి (168), సత్యవేడు (169) మొత్తం ఏడు అసెంబ్లీ నియోకవర్గాల్లో ఆయా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100మీటర్ల లోపు మూడు వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద డీయస్పీ స్థాయి అధికారితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో కలసి కేవలం ఐదు మందిని మాత్రమే అనుమతిస్తామన్నారు.

2లో

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి

–కలెక్టరు ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర-తిరుపతి: ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, సర్వీసు ఓటర్లు, సీనియర్ సిటిజన్లు పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న సాధారణ ఎన్నికల్లో పోలింగ్, సెక్టార్ అధికారులుగా... మైక్రో అబ్జర్వర్లు, ఇతర ఎన్నికల విధుల్లో తిరుపతి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి పేర్లు ఏ నియోజకవర్గం సంబంధించిన ఓటర్ల జాబితాల్లో నమోదు అయినదో తెలుసుకుని... ఆ మండలానికి సంబందించిన తహసీల్దార్ కార్యాలయం లో ఫారం -12 ను శాసనసభ, లోక్ సభ కు వేరు వేరు గా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫారం-12 దరఖాస్తు తో పాటు, ఎన్నికల విధులకు సంబంధించిన నియామక ఉత్తర్వులు, ఓటర్ కార్డు నకలు, ఉద్యోగ గుర్తింపు కార్డు జతపరచి ఈ నెల 22వ తేదీలోగా సంబంధిత తహసీల్దార్ కు అందజేయాలన్నారు. తహశీల్దార్లు తమ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి...నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు అందచేసే ఫారం-12 ధరఖాస్తులు ఒక రిజిస్టర్లో... ఇతర జిల్లా లో ఓటు హక్కు కలిగి ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులు వివరములు వేరే రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. 23న జిల్లాల వారి జాబితాలను (రెండు ప్రతులు) ధరఖాస్తులుతో సహా కలెక్టర్ కార్యాలయంలో తప్పనిసరిగా అందచేయాలని ఆయన తెలిపారు. వారి నియోజకవర్గం లో ఓటర్లుగా నమోదు అయిన ఉద్యోగులు ఇచ్చిన దరఖాస్తులు జాబితా తో సహా సంబందిత రిటర్నింగ్ అధికారి కి అందచేయాలన్నారు. భారత ఎన్నికల సంఘం సవరించిన నిబంధనల మేరకు ఈ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లు పోస్ట్ ద్వారా ఉద్యోగుల చిరునామాకు పంపబడదన్నారు. అందరూ ఉద్యోగులు విధిగా తమ నియోజకవర్గ కేంద్రం లో రిటర్నింగ్ అధికారిచే ఏర్పాటు చేయబడిన ఫెసిలిటేషన్ సెంటర్లో స్వయంగా హాజరై తమకు సంబంధించిన ఎన్నికల నియామక ఉత్తర్వు, ఓటర్ గుర్తింపు కార్డు నకలు, ఉద్యోగి గుర్తింపు కార్డు తీసుకుని వచ్చి వారి ఓటు హక్కును ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వినియోగించుకోవచ్చున్నారు. వచ్చే నెల 5వ తేదీ ఆదివారం పీవో, ఏపీవో, మైక్రో అబ్జర్వర్లు, సెక్టారు ఆఫీసర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఇక ఇతర జిల్లాల్లో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులు. అత్యవసర శాఖ సర్వీసు ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, అందరు డ్రైవర్లు, క్లీనర్లు, వీడియో గ్రాఫర్లు 6వ తేదీ సోమవారం తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టరు కోరారు.

విద్యుత్ షాక్‌తో ఏనుగు మృతి

విశాలాంధ్ర - గంగవరం : మండలంలోని బూడిదపల్లి గ్రామంలో గురువారం విద్యుత్ షాక్ తో ఏనుగు మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. గ్రామానికి చెందిన లక్ష్మయ్య పొలంలో వన్య మృగాలు వేట కోసం విద్యుత్ వైర్ల ద్వారా పొలంలో ఏర్పాటు చేయడం జరిగింది. మేపుకోసం పొలంనికి వచ్చిన ఏనుగు విదట్ షాక్ తో మృతి చెందినది. చిత్తూరు డీ ఫ్ ఓ స్థలం పరిశీలించాడు గంగవరం సీ ఐ చిన్నగోవింద్ కేసు నమోదు చేసి దర్యాపుచేస్తున్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి) అభ్యర్థి హాజరు కాని పక్షంలో ఆయన ప్రతిపాదితులు నామినేషన్ దాఖలు చేయవచ్చన్నారు. ఈ విషయం ఇంతవరకే రాజకీయ పార్టీలకు తెలియచేశామన్నారు. ఇక పార్లమెంటుకు నామినేషన్ దాఖలు చేసే వారు జనరల్ అభ్యర్థులు రూ.25వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.12,500 డిపాజిట్ సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. తిరుపతి పార్లమెంటు ఎస్సీ రిజర్వుడు అయినందున ఇక్కడ అభ్యర్థులు రూ.12,500 సెక్యూరిటీ డిపాజిట్ చేయాలన్నారు. అసెంబ్లీ స్థానాల్లో జనరల్ అభ్యర్థులు రూ.10వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5వేలు సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందని కలెక్టరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే వారు ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల లోపు తమ పత్రాలను అందచేయాలన్నారు. గురువారం నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చన్నారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ చాలా ముఖ్యమైందన్నారు. నామినేషన్ పత్రం సరిగా ఉందో లేదో రిటర్నింగ్ అధికారులు పరిశీలించాలని కలెక్టరు ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఈ నెల 26వ తేదీ ఉంటుందన్నారు. ఈ పరిశీలనకు అభ్యర్థి లేదా వారి ప్రతినిధి హాజరు కావచ్చన్నారు. పరిశీలన తరువాత అభ్యర్థుల జాబితా తమారు చేస్తామన్నారు. నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి ఈ నెల 29వ తేదీ వరకు గడువు ఉందన్నారు. ఆ తరువాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా తయారు చేస్తామన్నారు. ఆ సమయంలో అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు వారి అధికారిక గుర్తులు ఇస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత పోస్టల్ బ్యాలెట్, సర్వీసు ఓటర్లుకు, సీనియర్ సిటిజన్ల కోసం పోస్టల్ బ్యాలెట్ తయారు చేసి ఓటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ౖప్రక్రియ మొత్తం నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేస్తామన్నారు. రిజిస్టరు, గుర్తింపు పొందిన పార్టీలకు సంబంధించి నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి ఒక ప్రతిపాదకుడు సరి పోతారన్నారు. ఇతరులకు ఇద్దరు ప్రతిపాదితులు ఉండాలన్నారు. ప్రతిపాదితులకు ఓటర్ల జాబితాలో తప్పకుండా పేరు ఉండాలన్నారు. పార్లమెంటు అభ్యర్థికి పార్లమెంటు పరిధిలో ప్రతిపాదితుడు ఉండాలన్నారు. అసెంబ్లీకి సంబంధించి ఆ నియోజకవర్గ పరిధిలోనే ప్రతిపాదితులు ఉండాలని కలెక్టరు తెలిపారు. అభ్యర్థులు ఫారం-26లో అఫిడవిట్ దాఖలు చేయాలన్నారు. అభ్యర్థులు తమ అఫిడవిట్ ను .జాగ్రత్తగా పూరించాలన్నారు. రూ.10లు లేదా అంతకు మించి ఉన్న స్టాంపు పేపరుపై అఫిడవిట్ ఇవ్వాలన్నారు. ఇది చాలా ముఖ్యమన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తమపై ఉన్న పోలీసు కేసుల వివరాలు పత్రికా ముఖంగా ఓటర్లకు తెలియ చేయాలన్నారు. ఈ విషయం ప్రతి అభ్యర్థి గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ కోరారు. పోలింగ్ స్టేషన్లలో ఓటర్లకు తగిన ఏర్పాట్లు చేస్తున్నందున ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వచ్చే నెల 2 నుంచి 8వ తేదీ మధ్య పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఇక నామినేషన్ల సందర్భంగా ఎలాంటి హింస జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా నిఘా కెమెరాలు, ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది. ఎన్నికల కోడ్ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి పత్రికల్లో కథనాలు వస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి ప్రకటనలు, పెయిడ్ వ్యాసాలు రాస్తే అందుకు సంబంధించిన ఖర్చు అభ్యర్థుల జాబితాలో చేర్చుతామన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసినప్పటి నుంచి ఈ ఖర్చు లెక్కిస్తామని కలెక్టరు తెలిపారు. మీడియా వారు ప్రకటనల విషయంలో ఎన్నికల అధికారులకు సహకరించాలని ప్రవీణ్ కుమార్ కోరారు. ఎన్నికల ఉల్లంఘనలు ఉంటే తాము స్వయంగా పరిశీలిస్తామన్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే మీడియా వారు తనను స్వయంగా అడిగి నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఇక సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

మొదటి రోజు 16 నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి) మొదటి రోజున వైసీపీ నుంచి నలుగురు, టీడీపీ నుంచి ముగ్గురు, కాంగ్రెస్ నుంచి ఒకరు, బీసీవైపీ నుంచి ఒకరు నామినేషన్ దాఖలు చేశారు. ఇక ఆరు మంది స్వతంత్ర అభ్యర్థులు నామినేషన దాఖలు చేశారు.

నేడు పెద్దిరెడ్డి నామినేషన్

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆరు మండలాలలో ప్రతి గ్రామపంచాయతీ నుండి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ కు ప్రతి కార్యకర్త నేడు హనుమంతరాయుని దిన్ని చేరుకుంటారు.అక్కడి నుండి పాదయాత్రగా వచ్చి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. నాయకులు అన్నీవసతులు ఏర్పాట్లుచేశారు.మేము సిద్ధం మీరు సిద్ధమేనా అని అంటున్నారు.

మంచినీటి సరఫరాకు అంతరాయం : కమిషనర్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో శుక్రవారం మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మునిసిపల్ కమీషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. సైదాపురం మండలం కలిచేడు వద్ద గూడూరుకు నీటిని సరఫరాచేసే పైప్ లైన్ల లీకేజీతో శుక్రవారం పట్టణంలో మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ట్యాంకర్లతో నీటి సరఫరా చేపడతామన్నారు. లీకేజీ పైపులకు త్వరితగతిన మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరాను క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటామన్నారు.

వైఎస్ఆర్ గ్రామ హెల్త్ క్లినిక్ సెంటర్ తనిఖీ చేసిన కేంద్ర బృందం

విశాలాంధ్ర - దొరవారిసత్రం: దొరవారి సత్రం మండల పరిధిలోని నెలబల్లి వైయస్సార్ గ్రామ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను బుధవారం కేంద్ర బృందం తనిఖీ చేశారు. క్లినిక్ సెంటర్లో ఉన్న పలు రికార్డులను పరిశీలించారు.క్లినిక్ సెంటర్ లో ఉన్న అన్లైన్ లో ఉన్న పలు అంశాలు,పై అక్కడ ఉన్న సిబ్బందికు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం వైద్య నిపుణులు ప్రసాద్ సోనాద బంధార్ , ప్రసాద్ సోమనాథ్, వైద్యాధికారులు చైతన్య, చంద్రకళ ఉన్నారు.

తొలి నామినేషన్ వేసిన కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్సీపి తరపున సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య మొట్టమొదటి నామినేషన్ను గురువారం ఆర్వో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి చంద్ర ముని కి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ నామినేషన్ ప్రక్రియలో సంజీవయ్యతోపాటు తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ పాలక మండలి సభ్యులు వేనాటి రామచంద్రారెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు కట్టా సుధాకర్ రెడ్డి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వైయస్సార్సీపి యువ నాయకుడు వేనాటి సమంత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్సీపి విజయం సాధిస్తుందని తమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రతి ఒక్క పేదవాడికి అందాయని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైయస్సార్సీపి పార్టీది అన్నారు అలాగే రాబోవు ఎన్నికల్లో ప్రజలందరూ మరల వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించి ఆంధ్రప్రదేశ్ కు సీఎం ను చేస్తారని అలాగే పేట ప్రజలందరూ మీ పవిత్రమైన ఓట్లను వేసి తనని కూడా ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ పాలక మండల్ సభ్యులు వేనాడు రామచంద్రారెడ్డి, కట్టా సుధాకర్ రెడ్డి, కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి కలికి మాధవరెడ్డి, ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, జెట్టి వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి లేని పాలన అందించే తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందాం

విశాలాంధ్ర - చంద్రగిరి: అవినీతి లేని స్వచ్ఛమైన పాలన అందించే తెలుగుదేశం పార్టీకే ఓటేసి పులివర్తి నానిని అఖండ మెజారిటీతో గెలిపించుకుందామని ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పరిపాలనాధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని సైకిల్ గుర్తుకే ఓటు వేసి అధికారంలోకి తీసుకురావటమే ఏకైక ధ్యేయంగా తామంతా కృషి చేస్తున్నామని ప్రజలు తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తు పై ముద్రించి తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చంద్రగిరి మండలం పాత శానంభట్ల పంచాయతీలో తెలుగుదేశం, జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి అయిన మన చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని ప్రచార కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెదేపా మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ముడిపల్లి సురేష్ రెడ్డి, తులసి రెడ్డి, దేవేంద్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి, మొక్కల కుమార్ రాజారెడ్డి, చంద్రగిరి జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. గౌస్ భాషా, తుడా మాజీ డైరెక్టర్ బాలకృష్ణమూర్తి, ఎల్లప్ప రెడ్డి, కన్నయ్య నాయుడు, మాజీ సర్పంచ్ వేణు, బిజెపి సీనియర్ నాయకులు వెంకట ముని, నరేష్ కుమార్ నాయుడు, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ ల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి తెదేపా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.

మతుకువారి పల్లెలో ఘనంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - సదుం : సదుం మండల పరిధిలోని నడిగడ్డ పంచాయతీ మతుకువారిపల్లె గ్రామంలో వెలిసిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేక పుష్పాలతోను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగించారు.అన్నదానం ఏర్పాటు చేశారు. రాత్రి సీత రామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను ట్రాక్టర్ లో ఉంచి పుష్ప పల్లకి ఏర్పాటు చేసి గ్రామంలో ఊరేగించారు ప్రతి ఇంటి వద్ద మహిళలు కొబ్బరికాయలు కొట్టి హారతులు ఇచ్చారు.

రేపు బియ్యపు మధు నామినేషన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బియ్యపు మధుసూదనరెడ్డి ఈ నెల 20వ తేదీ శనివారం ఉద యం 11గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. బియ్యపు మధుసూదనరెడ్డి గురువారం వైసీపీ కార్యాలయంలో నియోజ కవర్గ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. నామినేషన్ సందర్భంగా భారీగా జన సమీకరణ చేయాలని నిర్ణయించారు. ఇందుకు తగిన ఏర్పాట్లుచే స్తున్నా రు. కాగా శ్రీరామనగర్ కాలనీలో గల వినాయక స్వామి ఆలయంలో పూజలు చేసిన తరువాత ప్రదర్శనగా వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేయనున్నారు.

జిల్లా టిడిపి అధ్యక్షులును సన్మానించిన నగరం టిడిపి నాయకులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం మండలం టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి.యర్ రాజన్ గురువారం మర్యాదపూర్వకంగా చిత్తూర్ లో కలిసి సాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 24 జరిగే ఎన్నికలలో ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. నేను సన్మానించిన వారిలో జిల్లా మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ అక్కల తిరుమల నాథ్, మండల మాజీ కార్యదర్శి హేమంత్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధికార ప్రతినిధి ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

చెక్ పోస్టులును అప్రమత్తం చేయడానికై ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - గుడిపాల : ఈరోజు గుడిపాల మండలంలోని తమిళనాడు సరిహద్దులో గల చెక్పోస్టులను ఐఆర్ఎస్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం వారు గొల్లమడుగు మరియు ముత్తిరాశి కుప్పం నందగల చెక్పోస్టను అకస్మిక తనిఖీ చేయడమైనది ఇందులో భాగంగా గుడిపాలన తహసిల్దార్ విజయలక్ష్మి, ఆర్.ఐ వంశీకృష్ణ, ఎంపీడీవో గణపతి, ఎస్.ఐ శ్రీనివాసరావు, ఎస్ ఎస్ టి టీం, ఎఫ్ ఎస్ టి టీం పాల్గొన్నారు ఎన్నికల నోటిఫికేషన్ ఈరోజు విడుదలైన సందర్భంగా అన్ని చెక్పోస్టో అప్రమత్తంగా ఉండాలని వాహనాలను చెక్ చేస్తూ అనుమానాస్పద వాటిని వెంటనే పై అధికారులకు తెలియపరచవలసిందిగా సూచించారు.

అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - పాకాల : అగ్నిప్రమాదాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పాకాల అగ్నిమాపక అధికారి గుణశేఖర్ రెడ్డి తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా గురువారం ఐదవరోజు స్థానిక పట్టణం లోని గ్యాస్ గోడౌను, పెట్రోల్ బంకుల వద్ద అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగే విధానం వాటిని ఎదుర్కోవల్సిన చర్యల గురించి ప్రయోగాత్మకంగా వివరించారు. అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు గురించి దానికి తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశం పై తగిన సూచనలు, సలహాలు అగ్నిమాపక సిబ్బంది తెలియజేశారు.. . ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కే.విశ్వనాథం ,ఎన్. ఆనంద నాయుడు, ఆర్. భాస్కర్, జి.రామకృష్ణ, బి.నాగార్జున, బి.సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు

రాయలపురంలో చెవిరెడ్డి లక్ష్మికి అపూర్వ సాగతం

విశాలాంధ్ర - చంద్రగిరి: జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ ఫలాలు గత ఐదేళ్ళలో ఏ ప్రభుత్వం అందించని పథకాలు ఇచ్చి జగనన్న తమ కుటుంబాలను ఆదుకున్నారు ప్రతి ఇంటికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు వ్యక్తి గత సేవా కార్యక్రమాలు చేశారు అవన్నీ గుర్తుంచుకుని మోహిత్ రెడ్డిని ఆదరించి గెలిపించాలని చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి మండలం రాయలపురం పంచాయతీ వెంకటంపేట, తొటిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం చెవిరెడ్డి లక్ష్మి ప్రతి ఇంటికి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కరోనా సమయంలో చెవిరెడ్డి కుటుంబ సభ్యులు చేసిన సాయం, సంక్షేమ పథకాలతో పొందిన లబ్ధిని గుర్తు చేశారు. రాయలపురం మహిళలు చెవిరెడ్డి లక్ష్మికి అపూర్వ స్వాగతం పలికి తమ మద్దతు తెలి పారు. తండ్రికి తగ్గ తనయుడుగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జనం ముం దుకు వచ్చారని, పెద్ద మనస్సు చేసుకుని గెలిపించాలని కోరారు. అధికారంలో ఉన్నా లేకపోయినా కష్టం వచ్చినా పండగ వచ్చినా ఎలాంటి ఆపద వచ్చినా చంద్రగిరి ప్రజలకు చెవిరెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆమె తెలిపారు. తమ కుటుంబ సభ్యుల కంటే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలను ఎక్కువగా చూసుకున్నారున్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన సేవకు రుణం తీర్చుకోవాలంటే ఆయన బిడ్డను ఎమ్మెల్యేగా చేయాలని అభ్య ర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తిప్పవరపాడులో టీడీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - గూడూరు : టీడీపీ గెలుపుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు. గూడూరు మండ లం తిప్పవరపా డులో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గజమాలతో ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు రాజు, భాస్కర్ రెడ్డి, రాఘవ రెడ్డి, రాధాకృష్ణా రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, దామోదర్, అమరేంద్ర, సుధాకర్ రెడ్డి, శీనయ్య, మధురెడ్డి పాల్గొన్నారు.

రామన్నను కలిసిన కృష్ణమూర్తి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి మున్సిపాలిటీలోని 13వ వార్డు కౌన్సిలర్ కృష్ణమూర్తి , జెట్టి కుమార్ జెట్టి ప్రకాష్ (లాయర్) రామ్ కుమార్ రెడ్డి కలిసి శాలువా కప్పి, పుష్ప గుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వెంకటగిరి మున్సిపాలిటీ గురించి ఇరువురు చర్చించడం జరిగింది.

అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ మంత్రి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరిలోని మల్లమ్మ గుడి వీధిలోని వార్డు12లో వెంకటగిరి గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి విరూపణ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు గౌరవ శ్రీ నేదురుమల్లి రాజలక్ష్మిమ్మ ఘనంగా స్వాగతించిన 12వ వార్డు ప్రజలు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి న్నారు.అనంతరం వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించినారు.

నామినేషన్లు దాఖలు చేసిన

మూడు పార్టీల అభ్యర్థులు

విశాలాంధ్ర - పుంగనూరు: 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వివిధ పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులునామినేషన్లు దాఖలు చేయడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో నియోజకవర్గ ఎన్నికల అధికారి మధుసూదన్ రెడ్డి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసి భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది నామినేషన్ల ఘట్టం ప్రారంభం కావడంతో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేస్తున్న చల్లా రామచంద్రారెడ్డి వారి తనయ చల్ల పూజా రెడ్డి ఇరువురు కలిసి రెండు నామినేషన్లు గురువారం రోజున దాఖలు చేయడం జరిగింది అదేవిధంగా ఇండియా కూటమి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి డాక్టర్ మురళీమోహన్ యాదవ్ కూడా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ అన్వర్ భాష పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీగా ఎంపీటీ రోడ్డుగా వచ్చి తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. తొలి రోజు నాలుగు నామినేషన్లు దాఖలు కావడం జరిగిందని ఎన్నికల అధికారి మధుసూదన్ రెడ్డి తెలిపారు ఎటువంటి అవాంఛనీ సంఘటన జరగకుండా పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేయడం జరిగింది.

పట్టణంలో బీసీవై పార్టీ జోరుగా ప్రచారం

విశాలాంధ్ర - పుంగనూరు: 2024 సార్విత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో బిసివై పార్టీ నాయకులు కార్యకర్తలు జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు పట్టణంలోని 26 27 28 29 30 31 వ వార్డులో జోరుగా గురువారం రోజున ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది ఇంటింటా తిరుగుతూ బీసీవై పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామచంద్ర యాదవ్ ను చెరుకు గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా బీసీవై పార్టీ నాయకులు సాంబమూర్తి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే నవ యువ నాయకుడు రామచంద్ర యాదవును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు అధికార పార్టీ గానీ ప్రతిపక్ష పార్టీ గానీ ఇంతవరకు నియోజవర్గం లో పాలన సాగించిన ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేసిన పాపాన పోలేదన్నారు పుంగనూరులో స్వేచ్ఛగా జీవిస్తున్న ప్రజలను అధికార పార్టీ ఇబ్బంది పెట్టడం జరిగిందని దాడులు దౌర్జన్యాలు రౌడీయిజం గుండాయిజం కబ్జాలు చేస్తూ ప్రజలను ఎంతో ఇబ్బంది పెట్టి ప్రజల జీవితాలతో ఆడుకోవడం జరిగిందన్నారు అలాంటివారు మరల మాయమాటలు చెప్పి ప్రజల నుండి ఓట్లు వేసుకోవడానికి వస్తున్నారన్నారు అటువంటి వారికి ఈసారి అవకాశం ఇవ్వకుండా మన భవిష్యత్తు కోసం నిత్యము పాటుపడే నాయకుడు రామచంద్ర యాదవ్ ను ఎన్నుకోవాలని కోరడం జరిగింది నియోజవర్గంలో ఎటువంటి పరిశ్రమ గాని విద్యాసంస్థలు గాని ఏవి అభివృద్ధి చేయని నాయకులు మనకు వద్దని ప్రజలంతా ఒకే దాటిపై కొచ్చి బిసివై పార్టీకి ఓటు వేయాలని కోరుతున్నామన్నారు ఎక్కడ జరిగిన ప్రజల నుండి బీసీవై పార్టీకి మద్దతు రావడం చాలా సంతోషకరమన్నారు నిరుద్యోగులు మైనార్టీలు రైతులు మహిళల సంక్షేమమే మా పార్టీ అజెండాగా ముందుకు వెళుతున్నామన్నారు అటువంటి పార్టీని రాబోయే 2024 మే 13న జరిగే ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు షెమి ఉల్లా నూర్ మున్నా తదితరులుపాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపికి మరింత బలం చేకూరింది: నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : కలిమిలి రాంప్రసాద్ రెడ్డి గారిని కలిసిన వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి ని వెంకటగిరిలోనే కలిమిలి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అశయ సాధన దిశగా 175కి 175 స్థానాలు కైవసం చేసుకునేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. పార్టీలో నాయకులకు మనస్పర్థలు ఉంటే సమన్వయంతో ముందుకు వెళ్తున్నట్టు తెలియజేశారు. దీంతో జరగబోయే ఎన్నికల్లో టిడిపి టులెట్ బోర్డ్ పెట్టుకోవడం తథ్యం మని చెప్పారు. తిరుపతి పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గలో వెంకటగిరి గత మెజారిటీ కన్నా అత్యధిక మెజారిటీని సాధిస్తామని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని అభ్యర్థించారు. అనంతరం కలిమిలి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అనంతరం వైయస్సార్సీపి రాష్ట్ర పరిశీలకులు ఎం ఆర్ సి రెడ్డి నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనంజయ రెడ్డిల లతో కలిసి కొంతసేపు వెంకటగిరి రాజకీయ స్థితిగతులపై చర్చించుకున్నారు. అనంతరం వెంకటగిరి రాజాలు సాయికృష్ణ యాచంద్ర , సర్వజ్ఞ కుమార యాచంద్ర రాజావారి కోటలో మర్యాదపూర్వకంగా నాయకులందరు కలిసి వెంకటగిరి రాజకీయ స్థితిగతుల గురించి చర్చించుకున్నారు

సత్యవేడులో తొలిరోజు రెండు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు అసెంబ్లీ స్థానానికి తొలి రోజు రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి.సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గురువారం నోటిఫికేషన్ విడుదల చేయడంతో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమ య్యాయి. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు ప్రత్యేకంగా ఆర్ ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.ఈ నేపథ్యంలో తొలి రోజు రెండు నామినేషన్లు బోనీ అయ్యాయి.ఇందులో భాగంగా వైఎస్ఆర్సిపి సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నూక తోటి రాజేష్ తరపున ఆయన సతీమణి చైతన్య భాను తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను నియోజవర్గ ఎన్నికల అధికారి నరసింహులు,సహాయక ఎన్నికల అధికారి రామాంజనేయులకు అందిం చారు. నూక తోటి రాజేష్ పేరును సత్యవేడు పట్టణం దలవాయి అగ్రహారం చెందిన మంజుల ప్రతిపాదించారు.వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నూకతోటి రాజేష్ తిరుపతి పట్టణం ఎస్టివి నగర్ నివాసిగా ఉన్నట్టు అఫిడవిట్లో పేర్కొన్నారు.బిఏ వరకు చదువుకున్నారు.అలాగే ఇండియా కూటమి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బాలగురవం బాబు తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి నర్సింహులకు అందించారు.బాలగృహం బాబు పేరును సత్యవేడు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన తమ్ముడు భాస్కర్ ప్రతిపాదించారు.బాలగురవంబాబు ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నట్టు అఫిడవిట్లో

పేర్కొనడం జరిగింది.కాగా అభ్యర్థుల నుంచి నామినేషన్ స్వీకరణకు పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక సీఐ దివాకర్ రెడ్డి, ఎస్సై వీరాంజనేయులు బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. ఏర్పాటు చేశారు.తహసిల్దార్ కార్యాలయం ప్రవేశ ద్వారం వద్దనే భారీ కేడ్లు ఏర్పాటుచేసి 100 మీటర్ల లోపు ఎవరిని అనుమతించలేదు.కేవలం నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు మరో నలుగురు మాత్రమే ఆర్‌ఓ కార్యాలయం లోపలికి వెళ్లడానికి అనుమతించారు.

ఎన్డీయే కూటమిలో నేతల ఐక్యతారాగం

- కార్యకర్తల్లో వెల్లివిరుస్తున్న ఆనందం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికలకు నగారా మోగిన వేళ బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా శ్రీకాళహస్తిలో ఎన్డీయే నేతలందరూ ఐక్యతారాగం చూపారు. ప్రముఖ నేతలందరూ ఏకతాటిపై రావడంతో కార్యకర్తల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఇదే ఐక్యత కనబరిస్తే... టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయం సులువు అవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి శ్రీకాళహస్తి అభ్యర్థిగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని అధిష్టానం ప్రకటించడంతో... ఇదే టికెట్ ఆశించిన మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా కొంతమేర అసంతృప్తికి గురైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కూటమిలో కొంత అలజడి రేగింది. అయితే అసంతృప్తికి గురైన నేతలతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు స్వయంగా చర్చించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏర్పడితే మంచి ప్రాధాన్యత ఇస్తూ పదవులు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఇక వినుత కోటాను జనసేనాని పవన్ కల్యాణ్ స్వయంగా పిలిపించి బుజ్జగించారు. ఈ చంద్రబాబునాయుడు చర్చించిన తరువాత కోలా ఆనంద్ అనుచరవర్గం ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఇక జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత ప్రచారంలో పాల్గొనక పోయినా... అదే పార్టీకి చెందిన కొట్టే సాయి, అంజూరు చక్రధర్ వర్గం కూటమి ప్రచారంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు తన వ్యక్తిగత కారణాలతో హైదరాబాదుకు వెళ్లడంతో ఇన్ని రోజులు ప్రచారంలో పాల్గొన లేక పోయారు. అయితే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి నామినేషన్ కు ఆయన హాజరయ్యారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డితో కలసి ప్రచారరథంలో ఊరేగారు. ఇక మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్య నామినేషన్ కార్యక్రమానికి హాజరు కాకపోయినా... ఆయన తనయులు సత్రవాడ ప్రవీణ్ హాజరయ్యారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, తిరుపతి పార్లమెంటు అభ్యర్థి వరప్రసాద్, జనసేన నేతలు కొట్టే సాయి, అంజూరు చక్రధర్ తో పలువురు ప్రముఖ నేతలు నామినేషన్ కార్యక్రమం కోసం ఒకే వేదికపైకి రావడంతో ఈ మూడు పార్టీల శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేతలందరూ కలిస్తే వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉంటుందని టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు అభిప్రాయ పడుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల తరువాత శ్రీకాళహస్తిలో ఎన్డీయూ కూటమి నేతలందరూ ఏకతాటిపైకి రావడం శుభపరిణామమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. భవిష్యత్తులో కూడా ఈ నేతల మధ్య ఐక్యత ఇలాగే కొనసాగాలని మూడు పార్టీల కార్యకర్తలు కోరుకుంటున్నారు. నేతలు ఐక్యంగా ఉంటే కార్యకర్తలు సర్వశక్తులూ ఒడ్డి ఈ ఎన్నికల్లో ఎలాగైనా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని గెలిపించుకుని శ్రీకాళహస్తిలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే తమ ఆశయమని వారు అంటున్నారు. శ్రీకాళహస్తి ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని ఎన్డీయే కూటమి శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నాయి.

టాస్క్ ఫోర్స్ ఆపరేషన్ సిబ్బందికి ఎలక్ట్రాల్ పంపిణీ

విశాలాంధ్ర- తిరుపతి : ఎర్రచందనం పరిరక్షణ కు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ లలో పాల్గొనే సిబ్బందికి టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ గురువారం ఎలక్ట్రాల్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. భగ్గుమంటున్న ఎండల ధాటికి సిబ్బంది డీ హైడ్రేషన్ కు గురి కాకుండా తగిన చర్యలు ఎస్పీ శ్రీనివాస్ తీసుకుంటున్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఆపరేషన్ సిబ్బంది యధావిధిగా తమ విధులను నిర్వహిస్తున్నారు. దీంతో సిబ్బంది ఎండల బారిన పడి అనారోగ్యానికి గురి కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన ఆరోగ్య జాగ్రత్తలు పాటించేందుకు సహకరి స్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇదే విధంగా రైల్వే కోడూరు, సానిపాయ, కడప సబ్ కంట్రోల్ కేంద్రాల ఆపరేషన్ టీమ్ లోని వంద మందికి పైగా సిబ్బందికి ఎలక్ట్రాల్ ప్యాకెట్లు అందజేసినట్లు తెలిపారు. వ్యూహాత్మక ప్రాంతాల్లో నిఘా తీవ్రం చేశామని చెప్పారు. సిబ్బంది వడదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చెంచుబాబు, ఆపరేషన్స్ ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి, సిఐ శ్రీనివాసులు, ఆర్ ఎస్ ఐలు పాల్గొన్నారు.

లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున రిటైర్డ్ ఐఎఎస్ నామినేషన్

విశాలాంధ్ర- తిరుపతి : విజయకుమార్ జి.ఎస్ఆర్ కే రిటైర్డ్ ఐఎఎస్ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున గురువారం 23- తిరుపతి పార్లమెంటు(యస్ సి) రిటర్నింగ్ అధికారి ప్రవీణ్ కుమార్, ఐ.ఏ.యస్.,కి గురువారం ఉదయం, స్థానిక తిరుపతి కలెక్టర్ ఛాంబర్ నందు నామినేషన్ పత్రాలు అందజేశారు.

అట్టహాసంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి నామినేషన్

హాజరైన ఎస్సీవీ, కోలా ఆనంద్, వరప్రసాద్ - డమ్మీ అభ్యర్థిగా బొజ్జల రిషితారెడ్డి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా దివంగత రాష్ట్ర మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గురువారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. అమృత ఘడియల్లో ఉదయం 11.20- 11.25గంటల మధ్య ఈయన తన నామినేషన్ పత్రాలను శ్రీకాళహస్తి రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డికి అందజేశారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి నామినేషన్ అందజేసే సమయంలో ఆయన వెంట శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జంగాలపల్లె తులసిరాం రెడ్డి ఉన్నారు. కాగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి డమ్మీ అభ్యర్థిగా ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి కూడా నామినేషన్ దాఖలుచేశారు. ఈమెతో పాటు తిరుపతి పార్లమెంటు అభ్యర్థి వరప్రసాద్, టీడీపీ నేత నరసింహ యాదవ్, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం ఉన్నారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఉదయం 8.30గంటల ప్రాంతంలో తన స్వగ్రామమైన ఊరందూరు నుంచి టీడీపీ కార్యకర్తలు, అభిమానులతో కలసి బయలు దేరారు. మొదట ఊరందూరు-శ్రీకాళహస్తి మార్గంలో ఉన్న తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి,చిన్నాన్న బొజ్జల హరినాథరెడ్డి, తాత బొజ్జల గంగసుబ్బరామిరెడ్డి సమాధుల వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఊరేగింపుగా శ్రీకాళ హస్తి పట్టణం శ్రీరామ నగర్ కాలనీ వద్ద గల వినాయక ఆలయంలో పూజలు చేశారు. పూజల అనంతరం శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, తిరుపతి పార్లమెంటు అభ్యర్థి వరప్రసాద్ తో కలసి ప్రచారరథంపై నిలబడి శ్రీరామనగర్ కాలనీ, బీపీ అగ్రహారం కూడలి, రామసేతు, సూపర్ బజారు కూడలి, నెహ్రూవీధి, నగరివీధి, బజారువీధి, సన్నిధివీధి, జలవినాయకస్వామి ఆలయం, పొన్నాలమ్మగుడి మీదుగా ఆర్డీవో కార్యాలయం చేరుకున్నారు. ఈ ప్రదర్శనలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ప్రదర్శన సందర్భంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా కూటమి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు జాగ్రత్తలు తీసుకున్నాయి. ప్రదర్శన ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకున్న తరువాత అందరినీ 100మీటర్లకు అవతల వైపే పోలీసులు ఆపేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషను దాఖలు చేయడానికి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డితో పాటు నలుగురిని మాత్రమే రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డి వద్దకు అనుమతించారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వెంట మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జంగాలపల్లె తులసిరాం రెడ్డితో పాటు ఓ న్యాయవాది ఉన్నారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అమృత ఘడియలో అనగా ఉదయం 11.20- 11.25గంటల మధ్య నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాణ పత్రం చదివారు. నామినేషన్ దాఖలు చేసిన తరువాత బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మదినం వేళ నామినేషన్ దాఖలు చేయడం ఆనదంగా ఉందన్నారు. తనకు ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా అవకాశం కల్పించిన నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు, కోలా ఆనంద్, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్, సత్రవాడ ప్రవీణ్, ఎస్సీవీ దిలీప్, జనసేన నేత కొట్టే సాయి, అంజూరు చక్రధర్, టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. మే 13న జరగునున్న ఎన్నికల్లో ప్రజలందరూ పెద్ద మనసుతో తనను ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని

మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

విశాలాంధ్ర- తిరుపతి : టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి గురువారం ఉదయం స్థానిక 31వ డివిజన్ పరిధిల...నాయకులు దుద్దేల బాబు, బొమ్మగుంట రవి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి కర పత్రాలు అందజేస్తూ, ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని భూమన అభ్యర్థించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని, జగనన్న అభివృద్ధి సంక్షేమ పథకాలను రెట్టింపు స్థాయిలో అమలు చేస్తారని తెలిపారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఔదార్యంతోనే తిరుపతిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయన్నారు. భూమన అభినయ్ ని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున భూమన కరుణాకర రెడ్డిని స్వాగతించారు. గడప గడపలో పూలు జల్లుతూ, వీధి వీధిలో గజ మాలలతో సత్కరించారు. అడుగడుగునా నీరాజనాలు పలికారు.ఈ కార్యక్రమంలో మేయర్ శిరీష కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, ఎం శేఖర్ రెడ్డి ఆరణి సంధ్య, ఆదిలక్ష్మి, దూది కుమారి, కల్పనా, కో ఆప్షన్ సభ్యుడు మట్లి వెంకట్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, దేవదానం, మల్లం రవిచంద్రా రెడ్డి, కట్టా జయరామ్ యాదవ్, కొల్లి రఘురామి రెడ్డి, దూది శివా రాయల్, తాళ్లూరి ప్రసాద్, తొండమనాటి వెంకటేష్ రెడ్డి, లక్ష్మీ వెంకటేష్, ఊటుగుంట మోహన్, మణ్యం మునిరెడ్డి, సత్యా, పునీత, పుష్ప యాదవ్, ఆర్వీ మగీ మొదలియార్, కేఎమ్ కిరణ్, ఇమ్రాన్ సాహెబ్, తిమ్మారెడ్డి, దాము, కొత్తపల్లి దామోదర్, కృష్ణ మూర్తి, పుష్పలత యాదవ్, కృష్ణమూర్తి, లోక, చెంగల్ రాయలు, రోశయ్య, పెరుగు బాబు యాదవ్, బచ్చు పెరుమాళ్, గణేష్ రాయల్, యాదవ కృష్ణ, బొగ్గుల వెంకటేష్, చిరంజీవి, చైతన్య, అబ్బు, కుసుమ, మదు సూధన్ నాయుడు, కంకణాల రమేష్ నాయుడు, షర్మిల, విజయా రాయల్, గల్లా కవితా రాయల్, విజయలక్ష్మి రాయల్, మస్తానమ్మ, శ్యామల, మాధవ నాయుడు, శాంతా రెడ్డి, శారదమ్మ, రాచవేటి రామ్మూర్తి, స్టోర్ మురళి, అరుణ్ కుమార్, విజయ శాంతి, రాజేశ్వరి, దువ్వూరు చంద్ర శేఖర్ రెడ్డి, తిమ్మారెడ్డి, మనోహర్ రెడ్డి, పవన్, ఎన్ వీ సురేష్ రాయల్, పాల్గొన్నారు.

రాస్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాష్ట్రీయ సేవా సమితి (రాస్) పొదుపు సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో గురువారం తొట్టంబేడు మండలం కన్నలి ఎస్టీ కాలనీలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీరాముని చిత్రపటానికి అలంకరించి, పూజా నైవేద్యాలను సమర్పించారు. భారత సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని వారు ఈ సందర్భంగా కోరుకున్నారు. శ్రీరామునిజీవితం అందరికీ ఆదర్శం అన్నారు.ఈ వేడుకల్లోకాలనీవాసులతోపాటు రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమపాలన సాధ్యం

విశాలాంధ్ర-కోట: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించు కొంటేనే సాధ్యమని వైకాపా రాష్ట్రసంయుక్త కార్యదర్శి నల్లపురెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళి తనయు డు మేరిగ రేవంత్ చక్రవర్తి నార్త్ గిరిజన కాలనీ, హరిజనవాడ పల్లగుంట ,తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడు సంతో షంగా ఉండాలని ఉద్దేశంతో తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటిం చిన విధంగా సంక్షేమ ఫలాలు వారి వారి ఖాతాలో నేరుగా అందించిన మహా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు మే13 జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించ వలసిన దిగా కోరారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ సంపత్ కుమా ర్ రెడ్డి,ఎంపీటీసీ మొబిన్ భాష,అద్దాల శివ,చిరంజీవి, టింకర్ రవి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ పట్టదా...?

విశాలాంధ్ర - పాకాల : ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చి నెల రోజులు దాటినా కొందరు అధికారులకు పట్టడం లేదు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా అమలు చేయాలన్న నిబంధనలు అసలు ఖాతరు చేయడం లేదు. గోర్పాడు గ్రామపంచాయతీ బిల్లయ్య గారి పల్లెలో చంద్రగిరి శాసనసభ్యులు చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి పేరుతో దర్శనమిస్తున్న సిమెంట్ బెంచ్ ఇందుకు నిదర్శనం. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ నాయకుల విగ్రహాలు, పేర్లు కనిపించకుండా చేయాలి . పంచాయతీ స్థాయిలో ఎన్నికల నియమావళి అమలు చేయాల్సిన బాధ్యత పంచాయితీ కార్యదర్శి పైన ఉంది. అయితే సంబంధిత పంచాయతీ కార్యదర్శి నిబంధనలను ఖాతరు చేయడం లేదు. ఎవరు చూదరన్న ధైర్యమో చూసినా ఏం చేస్తారు లే అన్న ధీమా నో ... తెలియట్లేదు. కానీ విధి నిర్వహణలో అంతులేని నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఆ సారు... తీరు అంతే. సుమారు ఎనిమిదేళ్లుగా పాకాల మండలంలో తిష్ట వేసిన ఆ పంచాయతీ కార్యదర్శి తీరు అంతేనన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక మండలంలో మూడు సంవత్సరాలు పనిచేసిన తర్వాత ఇతర మండలానికి బదిలీ కావాల్సి ఉంది. అయితే ఆ కార్యదర్శి పాకాల మండలంలోనే ఒక పంచాయతీ నుండి మరొక పంచాయతీకి మారుతూ సుమారు 8 సంవత్సరాల నుండి పాకాల మండలంలోని తిష్ట వేసి కూర్చున్నాడు. మండలంలోని పాకాల , దామలచెరువు గ్రామ పంచాయతీలు మినహా దాదావు అన్ని పంచాయతీలలోనూ కార్యదర్శిగా పనిచేసి నట్లు ప్రజలు చెప్పున్నారు. విధి నిర్వహణలో అతను నిర్లక్ష్య ధోరణితో, అంతులేని అలసత్వం తో విధులు నిర్వహిస్తున్నాడనే విమర్శలున్నాయి. కోడ్ అమలు లోకి రాగానే కొన్ని బెంచిలకు తూతూ మంత్రంగా స్టికర్ లు అతికించి మిగిలిన వాటిని వదిలేసాడని ప్రజలు చెప్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు కొరడా ఝులిపించి ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా అమలు అయ్యేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

మొదటి రోజున ముగ్గురు నామినేషన్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి రోజైన గురువారం ముగ్గురు నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ తరపున బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి రెండు సెట్లు, బొజ్జల రిషితారెడ్డి రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేశారన్నారు. ఇక బీసీవైపీ పార్టీ తరపున కె.దినద్ బాబు ఒక నామినేషన్ దాఖలు చేశారన్నారు.

కోర్ డిసిప్లిన్ ఇంజనీర్లు దేశం యొక్క దశను మార్చండి

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీసాయినాథ్ నగర్ లోని మోహన్ బాబు విశ్వవి ద్యాలయం (ఎంబియు)లో గురువారం సస్టైనబుల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అండ్ రోబోటిక్ టెక్నాలజీస్ (ఎస్ ఎంఏఆర్ టి ఈ) థీమ్ తో మెకానికల్ ఇంజనీరింగ్ పై 1వ అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశంలోని పలు యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు హాజరయ్యారు. ముందుగా వక్తలు సావనీర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. "ఇంపార్టెన్స్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ ఇన్ నేషన్స్ డెవలప్మెంట్" పై పలు వురు ప్రసంగించారు. చెన్నైలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ నుండి డాక్టర్ జి. వెంకటరత్నం, బెంగుళూరులోని డిఆర్డిఓలోని రీసెర్చ్ ఎస్టాబ్లిష్మెంట్ నుండి డాక్టర్ వి. ఢిల్లిబాబు, సైంటిస్ట్-ఎఫ్, ఇందిరా గాంధీ సెంటర్ నుండి సైంటిఫిక్ ఆఫీసర్-ఎఫ్ డాక్టర్. ఎన్.ఎల్. పార్థసారథి ఆటోమిక్ రీసెర్చ్, కల్పకం, డి.దామోదర్ నాయుడు, నిజఖ రావంద్స్ ప్లాస్టెక్ నుండి, మరియు వికాస్ సింగ్, మోహన్ బాబు యూనివర్సిటీ చీఫ్ గ్రోత్ అండ్ స్ట్రాటజీ ఆఫీసర్, ఆర్ సత్య మెహెర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం తోపాటు యూనివర్సిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, డీన్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డా. అవిరేణి శ్రీనివాసులు, డీన్ ఫండ్ రీసెర్చ్ డా.ఈశ్వర్ సుంకర, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ బి.ఎం. సతీష్, డిపార్ట్మెంట్ హెడ్ డా.ఆర్. సత్య మెహెర్తో సహా యూనివర్సిటీ కీలక అధికారులు, డీన్లు, మరియు విభాగాధిపతులు పాల్గొన్నారు. మొదటి రోజు టైమ్స్ ఆఫ్ ఇండియాలోని సీనియర్ జర్నలిస్ట్, రచయిత్రి, స్పీకర్ దిపాల్ గాలా మోడరేట్ చేసిన "ఇంపార్టెన్స్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ ఇన్ నేషన్స్ డెవలప్మెంట్" అనే అంశంపై కీలకమైన ప్యానెల్ చర్చ జరిగింది. మెకానికల్ ఇంజనీరింగ్పై అంతర్జాతీయ సమావేశం సస్టైనబుల్ మ్యానుఫ్యాక్చరింగ్, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఆటోమేషన్ను అభివృద్ధి చేయడానికి కీలకమైన వేదికను అందించింది, అయితే ప్యానెల్ చర్చలు ప్రముఖ ఆవిష్కరణలు మరియు తిరుగులేని పురోగతిని నడపడంలో కోర్ ఇంజనీరింగ్ విభాగాల యొక్క కీలక పాత్రను నొక్కిచెప్పాయి. ఈ కార్యక్రమాన్ని డా.మణికందన్ నటరాజన్ మరియు డా . తేజశ్రీ సమన్వయం చేసారు.

బిజెపి ప్రభుత్వం ఓడిపోవడం ఖాయం

కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

విశాలాంధ్ర -తిరుపతి : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలోకి రాదు అని,కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని కేంద్ర మాజీ మంత్రి,తిరుపతి మాజీ ఎంపీ డా.చింతామోహన్ అన్నారు.తిరుపతి నగరంలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు.నగరంలో కృష్ణాపురం ఠానా,గాంధీ రోడ్, నాలుగు కాళ్ళ మండపం,గిరిపురం, చెన్నారెడ్డి కాలనీ, అంబేద్కర్ కాలనీ, ముత్యాల రెడ్డి పల్లి తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.తిరుపతిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని,అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండని ఓటర్ల కోరారు.వేల కోట్ల ప్రాజెక్టులు తెచ్చింది,ఇకపై తెగిలిగిన సత్తా కాంగ్రెస్ కే సాధ్యమన్నారు. విద్యార్థులను నిరుద్యోగులను బీజేపీ,వైసీపీ దగా చేసిందన్నారు.బీజేపీ,వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగం భారీగా పెరిగిందని,ఎస్సీ,ఎస్టీ,ఓబీసీలకు వర్గాలకు చెందిన ఇంటర్ డిగ్రీ చదివే విద్యార్థులకు ఏడాదికి 30 వేల రూపాయలు స్కాలర్షిప్లు ఇస్తామని,పీజీ చదివే విద్యార్థులకు 40 వేల రూపాయలు స్కాలర్షిప్ప,ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఉచితంగా,రైతులకు రెండు లక్షల రుణమాఫీ,వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు నెలకు 5 వేలు ఇస్తామని చెప్పారు.ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం,మన్నవరం బెల్ ఫ్యాక్టరీ దుగ్గరాజపట్నం ఓడరేవులు పూర్తి చేస్తాం,ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇండ్లు మంజూరు చేస్తామన్నారు.ప్రజల్లో కాంగ్రెస్ కి అపూర్వ స్పందన లభిస్తోందని,ఇందిరమ్మ రాజ్యం మళ్ళీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు.ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు,నిరుద్యోగులు విద్యార్థులు,రైతులు,మహిళలు ఏ ఒక్కరు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు పట్ల సంతృప్తికరంగా లేరన్నారు.బీజేపీ,వైసీపీ ప్రభుత్వాలకు ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిటీ అధ్యక్షుడు గోపిగౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తేజోవతి,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షురాలు శాంతి యాదవ్,ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు జావేద్,యువజన కాంగ్రెస్ నగర అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం

ఏపీయుఎస్ నారాయణవనం మండల శాఖ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణ వనం నేడు స్థానిక జడ్పీహెచ్ బాలికల ఉన్నత పాఠశాల యందు జరిగిన మండల కార్య నిర్వాహకవర్గ సమావేశంలో మండల అధ్యక్షు లుగా ఆర్ కె ఎఫ్ తుంబూరు నందు పనిచేయుచున్న షణ్ముఖ మొదలి ఎంపీపీ ఎస్ కనిమిట్టనందు పనిచేయుచున్న ఎస్ రాజేంద్రన్ ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకోవడం జరిగినది తదుపరి మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది గౌరవాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం మండల మహిళా కార్యదర్శిగా భువనేశ్వరి కోశాధికారిగా బాలాజీ మండలఉపాధ్యక్షురాలుగా వనజ కన్వీనర్ ఏ జ్యోతి ఎం టి ఎస్ కన్వీనర్ టి రమేష్ క్రీడా కన్వీనర్ రాజా మండల కార్యవర్గ సభ్యులుగా ఎమ్మార్ దేవీ లక్ష్మి, ఎస్ విజయలక్ష్మి, బి చెంచమ్మ , టి హేమావతి ఆర్ ఇందుమతి,ఎ. గిరి ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి జిల్లా అధ్యక్షులు టి నాగరాజు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఓ పి ఎస్ విధానాన్ని తమ మేనిఫెస్టోలో పెట్టి అమలు పరచాలని కోరారు కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం దేశభక్తి, సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థుల్లో పెంపొందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగరాజు దొరస్వామి జిల్లా ఉపాధ్యక్షులు తేజ మూర్తి జిల్లా కౌశల్ కన్వీనర్ డి ధనంజయులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో 50 వడ్డెర కుటుంబాల టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - గూడూరు : ప్రజాగళం యాత్ర సూపర్ 6 పథకాలలో ప్రచారంలో భాగంగా గూడూరు మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్రాజు ఆధ్వర్యంలో గురువారం చెన్నూరు పంచాయతీలో స్థానిక నాయకులు కరుణాకర్ రెడ్డి, మట్టం శ్రావణి రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, మధురెడ్డి, అల్లం క్రిష్ణయ్య, మేకల భాస్కర్ సమక్షంలో వడ్డెర కులానికి చెందిన 50 వైసీపీ కుటుంబాల వారు టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్, కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెలబల్లి భాస్కర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, తిరుపతి శ్రీనివాసులు, తూర్పునాటి శ్రీనివాసులు, తిరుపతి రంజిత, లక్ష్మయ్య, మల్లి బ్రహ్మయ్య, రాజేశరమ్మ, తిరుపతి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'సేవ్ శ్రీకాళహస్తి'

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి నామినేషన్ దాఖలు సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ వీధుల్లో నిర్వహించిన ప్రదర్శనలో 'సేవ్ శ్రీకాళహస్తి' ప్లకార్డులు అందరినీ ఆకట్టుకున్నాయి. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పలువురు ఈ ప్లకార్డులు ప్రదర్శించారు. ఇది చూసి శ్రీకాళహస్తిలో వైసీపీ పాలనలో జరుగుతున్న అక్రమాలు, దౌర్జన్యాల ను గురించి ప్రజలు నెమరు వేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఈ దౌర్జన్యాలు, అక్రమాలకు చరమగీతం పాడతారని పలువురు చర్చించుకోవడం కనిపించింది. బొజ్జల గోపాల కృష్ణారెడ్డి హయాంలో శ్రీకాళహస్తి ఎంతో ప్రశాంతంగా ఉండేదని.. అయితే వైసీపీ పాలన మొదలైనప్పటి నుంచి శ్రీకాళహస్తిలో స్వేచ్ఛ పూర్తిగా హరించుకు పోయిందని ప్రజలు అనుకోవడం కనిపించింది. అందుకే ఈ నినాదం అందరినీ ఆకట్టుకుంది.

స్వతంత్ర అభ్యర్థిగా దినద్‌బాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే పదవికి కె.దినద్ బాబు అనే వ్యక్తి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డికి అందజేశారు.

శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణంలో గురువారం మధ్యాహ్నం కార్వేటినగరం గ్రామ వాసులు వి శ్రీజ, చిరంజీవి వారి కుమార్తె వి ఐశ్వర్య కు పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ అధికారి సురేష్ కుమార్ టిటిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలోనే బైరాగిపట్టెడ పరిశ్రాల ప్రాంతాలలో ప్రచార కార్యక్రమం

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతిలోనే బైరాగి పట్టెడ పరిశ్రాల ప్రాంతాలలో తిరుపతి అసెంబ్లీ అభ్యర్థి ఆరని శ్రీనివాసులు తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి కుమారుడు నవీన్ గుప్త మరియు బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నగర, నాయకులు, కార్యకర్తలు , మహిళలు యువకులు వ్యాపారస్తులు మేధావులు తదితరులు వేలాది మంది పాల్గొని ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాలు పంచి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు గారి" గ్లాసు "గుర్తుపై ఓట్లు వేసి మరియు తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వరప్రసాద్ గారి " కమలం "గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నుండి భాను ప్రకాష్ రెడ్డి, పొనగంటి భాస్కర్ ,అజయ్ కుమార్, వరప్రసాద్,పేసుబాల చంద్రశేఖర్, డాక్టర్ నరేష్ మల్ల కుప్పం శేఖర్, నాదముని ,తేజ, బాల భాస్కర్, గుండాల నాయక్ నవీన్ రాయల్ సుబ్బు యాదవ్ సుబ్రహ్మణ్యం యాదవ్ పగడాల ప్రభాకర్ తదితరులు మరియు టిడిపి నుంచి మాజీ శాసనసభ్యులు సుగుణమ్మ, పులిగోరు మురళి, చిన్న బాబు, ,ఆర్ సి మునికృష్ణ, శ్రీధర్ వర్మ , కృష్ణ యాదవ్,కరాటే చంద్ర, ముని రామయ్య,పాతకం వెంకటేష్ , జనసేన నుండి డాక్టర్ హరిప్రసాద్,పొలకల మల్లి, రాజారెడ్డి ,సుభాషిని,కొండ రాజయ్య, ఆర్మాట్ కృష్ణ ప్రసాద్, బెల్లంకొండ సురేష్, హేమంత్, హిమగిరి,కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నగరిలో గాలి భాను ప్రకాష్ నామినేషన్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరిలో టీడీపీ అభ్యర్థి గాలి భాను ప్రకాష్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకు మందు తన స్వగ్రామం అయినా రామచంద్రాపురం మండలం, వెంకట్రా మపురం నందు తన తండ్రి గాలి మద్దు కృష్ణమనాయుడు సమాధి వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి, అక్కడ నుంచి నగరిలోని కొత్తపేటలో ఉన్న వినాయక స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నగరికి చేరుకున్నారు. ఘనంగా బారీ ఎత్తున కార్యకర్తలతో కలిసి ర్యాలీ నగరి ఎంఆర్వో ఆపీస్ నందు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసినా అనంతరం గాలి భాను ప్రకాష్ మీడియా మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో జగన్ వర్సెస్ జనం అని వైసిపి పాలనపై ఎంత వ్యతిరేకత ఉందో నామినేషన్ వేయడానికి వచ్చినా జనాదరణ చూస్తే అర్థమవుతుందని చెప్పారు. వైసీపీ లాంటి అరాచక ప్రభుత్వాన్ని, అసమర్థ ప్రభుత్వాన్ని ఇంతవరకు ఎప్పుడు చూడలేదని, ఇదేవిషయాన్నిప్రజల్లోకివెళ్ళినప్పుడు చెబుతున్నారన్నారు. ప్రజల కోసం వచ్చామని, ప్రజల నుండి వచ్చామని, ప్రజల కోసమే తమ పోరాటమని తెలిపారు. రేపు జరగనున్న ఎన్నికలలో జగన్ వర్సెస్ జనమే తప్ప జగన్ వర్సెస్ ఇతర పార్టీలు కాదని, ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, అలాగే నగిరి నియోజవర్గంలో కూడా తెలుగుదేశం పార్టీ జెండాలు ఎగరవేస్తామని గాలి భాను ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి పార్టీ ఉమ్మడి నాయకులు కార్యకర్తలు అక్క చెల్లెలు భారీగా పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి సంక్షేమమే అజెండా

చిత్తూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి దగ్గు మళ్ళప్రసాదరావు ఎంపీ టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర -చిత్తూరు: అభివృద్ధి సంక్షేమమే నా ప్రధాన జెండా నని చిత్తూరు పార్లమెంట్ టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. గురువారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఎలాంటి ఆర్భాటం లేకుండా చిత్తూరు టిడిపి ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రీయ సంస్థలను జిల్లాకు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ,యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తన శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు తగిన ప్రాధాన్యత ఇస్తానన్నారు. నేడు రాష్ట్రంలో సమర్థవంతమైన పరిపాలన లేకపోవడంతో అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయని తద్వారా సుమారు 20 ఏళ్ల పాటు రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడి పోయిందన్నారు . ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టాలంటే సమర్థవంతమైన ముందుచూపు ఉన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలు నెలకొన్న సమస్యలను చట్టసభలలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. జిల్లా సమస్యలపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని వీటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరంగా ఉన్న పలు సమస్యలను పరిష్కరించడానికి తనవంతుగా కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దుర్గా ప్రసాద్ రావు సతీమణి సుజాత, కుమారుడు రాదే, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాజీ మేయర్ కటారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

22న అమరనాథ రెడ్డి నామినేషన్

- జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు

విశాలాంధ్ర - పలమనేరు :ఈనెల 22వ తేదీన పలమనేరు నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్. అమరనాథరెడ్డి తన నామినేషన్ ను దాఖలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీలో గురువారం ఆయన మీడియా సమావేశంలో పాల్గొని వివరాలను వెల్లడించారు. 22వ తారీఖు ఉదయం 10 గంటలకు స్థానిక ఓం శక్తి ఆలయం వద్ద పూజల నిర్వహించి ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఓం శక్తి ఆలయం వద్ద నుంచి అయ్యాకన్నా వీధి, బజార్ వీధి, జవిలివీధి మీదుగా ర్యాలీ నిర్వహించి స్థానిక వి.వి. మహల్ వద్ద కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించ నున్నట్లు ఆయన తెలియజేసారు. కాబట్టి ఈ కార్యక్రమానికి ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు, యువత, మహిళలు,అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు,నాయకులు, కార్యకర్తలు లతో పాటు జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చిత్తూరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఆదర్శం గా తీర్చిదిద్దానని చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి తెలిపారు. గురువారం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరిందన్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలు పరి ష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరా న్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తన వద్ద ప్రణాళికలు ఉన్న ట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప నగర మేయ ర్ అముద, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు మాజీ ఎంపీపీ సహా పలువురు టీడిపి పార్టీలో చేరిక

విశాలాంధ్ర పలమనేరు : పలమనేరు మండలం మాజీ ఎంపీపీ రంగయ్యా నాయుడు తోపాటు పలువురు వైకాపా నుంచి మాజీ మంత్రి సమక్షంలో టిడిపిలో చేరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రంగయ్యా నాయుడుతో పాటు మండలానికి చెందిన జగదీష్, మోహన్,, సుబ్రహ్మణ్యం, మణికంత, షన్ముగం,బాలాజీ, థామస్, పౌల్ రాజ్, రాజు, కుమార్, ప్రవీణ్, శశి కుమార్ తదితరులు పార్టీలో చేరినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వారికి కండువా వేసి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, యూత్ అధ్యక్షులు వెంకట ముని రెడ్డి, కవీంద్ర నాయుడు, ఆనంద నాయుడు, పూర్ణచంద్ర నాయుడు, రఘునాథ్ రెడ్డి, అనిల్,మురళీ మెహన్, నాగరాజు,సుధాకర్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..పట్టణంలో వైకాపా నుంచి టిడిపిలోకి భారీగా వలసలు పలమనేరు పట్టణానికి చెందిన పలువురు వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతుండడంతో ఆ పార్టీలోకి పలువురు భారీగా వలస బాట పట్టారు. ఆ మేరకు గురువారం పట్టణంలోని 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మరియు మాజీ వార్డు మెంబరు సుధాకర్, 15వ వార్డు వైకాపా ఇన్చార్జ్ మరియు సత్య గంగమ్మ గుడి వైస్ చైర్మన్ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కే. కృష్ణమూర్తి లతో పాటు టెంపో ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ జి ఎస్ జగదీష్, రెడ్డప్ప, పట్టినాయుడు లతో పాటు వారి అనుచరులు తెలుగుదేశం తీర్థం పూచ్చుకున్నారు. ఇక అదే విధంగా అంబేద్కర్ నగర్ కు చెందిన పలువురు యువత టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పార్టీలోకి ఘన స్వాగతం తెలియజేసి పార్టీ కండువాలు వేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ఆర్ వి బాలాజీ, కుట్టి, గిరిబాబు, ఖాజా, సుబ్రహ్మణ్యం గౌడు, నాగరాజు, చిన్నీ, బి.ఆర్.సి కుమార్, కృష్ణమూర్తి గౌడు, మదన్, శ్రీధర్., భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఆకట్టుకున్న సుధాకర్ డైలాగ్ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మరియు మాజీ వార్డ్ మెంబర్ సుధాకర్ చెప్పిన ఎన్టీఆర్ డైలాగ్ అందరినీ ఆకట్టుకుంది. ఐదు నిమిషాల డైలాగ్ ను అనర్గళంగా చెప్పడంతో అందరూ చప్పట్లతో ఆయన్ను అభినందించారు.

టిడిపిలో చేరిన జీడిమాకుల పల్లె మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - గంగవరం : గంగవరం మండలం జీడిమకులపల్లి పంచాయతీ వైసిపి మాజీ సర్పంచ్ పి. రఘునాథరెడ్డి తన సతీమణి కోమలాతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన అనుచరులు కూడా తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో వారు ఇరువురి దంపతులతో పాటు వెంగంవారిపల్లి మాజీ సర్పంచ్ జయప్ప, మారేడుపల్లికి చెందిన బాబు, కొంగోళ్ల పల్లికి చెందిన సుబ్రహ్మణ్యం, యుగేష్, వరలక్ష్మి, శకుంతలమ్మ, దేవాతదితరులు మాజీ మంత్రి సమక్షంలో టిడిపి చేరిన వారిలో ఉన్నారు. అలాగే గంగ్రాజు పల్లి పంచాయతీ ఉగిని గ్రామం బండ ఇండ్లు నుంచి పలువురు వైకాపా నుంచి టీడిపి లోకి చేరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, సురేంద్ర బాబు, బాలచంద్రారెడ్డి,రవి తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరు మండలంలో మేరిగ ప్రచారం

విశాలాంధ్ర- చిల్లకూరు: గూడూరు అసెంబ్లీనియోజ కవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి మేరిగమురళీదర్ గురువారం, తమ్మినపట్నం రామాలయంలో పూజలునిర్వహించి అనంతరం తమ ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. సీనియర్ నాయకులు యరటపల్లి జానకి రామిరెడ్డి, యద్దల మదుసూదనరెడ్డి , వేమారెడ్డి కుమార్, బుర్లా విష్ణువర్ధన రెడ్డి, యరటపల్లి చరణ్ రెడ్డి, కమ్మవారిపాళెం నక్కా రాజేష్ తదితరులు మురళిధర్ వెంట ఉన్నారు. అంతకు ముందు చింతవరం నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులుఅందరూ ఐకమత్యంగా పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన ద్వారకనాథరెడ్డి

విశాలాంధ్ర సదుం : సదుం మండలం యర్రత్తి వారి పల్లి అయ్యప్ప స్వామి గుడిలో తంబళ్లపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి నామినేషన్ కి బయలుదేరిన సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం నామినేషన్ వేయడానికి వందలాది వాహనాలతో ర్యాలీగా బయలుదేరారు . సదుం నుండి బయలుదేరి తంబళ్లపల్లెలో నామినేషన్ వేశారు. ఆయన వెంట పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి ,వెంకటరెడ్డి, సోమశేఖర్ రెడ్డి , రెడ్డిస్ రెడ్డి, పెద్దిరెడ్డి కుటుంబము అందరూ వెళ్లడం జరిగింది.

గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉంటే

వెంటనే పరిష్కరిస్తాం : ఎంపీపీ

విశాలాంధ్ర - తడ : మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య రానివ్వొద్దని ఎంపీపీ కొలవి రఘు సూచించారు. తడ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం తడ ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలవి రఘు మాట్లాడుతూ వేసవి సమయంలో గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారించాలన్నారు. ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అత్యవసరమైతే తాగునీటి ఎద్దడి నివారణ కోసం డీఎంఎఫటీ నిధుల ద్వారా బోర్లు తవ్వించాలని కోరారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా త్రాగునీటి సమస్య ఉన్నట్లు తెలియపరిస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శిలు ,సర్పంచులు ఎంపీటీసీలు గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఉన్నట్లు తెలియపరిస్తే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆమోస్ బాబు, జడ్పిటిసి ఇందుమతి, మండల వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ ,రమేష్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ భవాని, కో ఆప్షన్ సభ్యుడు హుస్సేన్ ఎంపీటీసీలు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బూదనం మేతపొరంబోకు ఆక్రమణ యత్నం

అడ్డుకున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-చిల్లకూరు: బూదనం గ్రామపంచాయతీ మేతపొరంబోకు భూముల కబ్జాకు గురువారం,కొందరు ప్రయత్నించడంతో గ్రామస్తులు ఐకమత్యంతో అడ్డుకున్నారు. విఆర్వో భాస్కర్‌కు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని గ్రావెల్ టిప్పర్‌ను చిల్లకూరు పోలీసుస్టేషన్కు తరలించారు. ఎస్ఐ అంజిరెడ్డితో మాట్లాడగా తాను మధ్యాహ్నం వరకు పైఅదికారుల అనుమతి తీసుకుని వ్యక్తిగత పనులలో ఉన్నట్లు, తాహాశీల్దారుకు సమాచారంఇవ్వాలని సూచించారు. విఆర్వో భాస్కర్ మాట్లాడుతూ సర్వేనంబర్ 214 మరియు 215 లుగా గుర్తించడం జరిగిందిఅని, విషయం తాహాశీల్దారు ద్రుష్టికి తీసుకుని వెళ్లి హెచ్చరిక బోర్డు పెడతామని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ మేతపొరంబోకు, గిరిజన స్మశానవాటిక ఆక్రమణకు ప్రయత్నంచేస్తున్నారు అని ఎట్టిపరిస్థితుల్లో ఇది జరగనివ్వమని పేర్కొన్నారు. గిరిజన స్మశాన ఆక్రమణల విషయం ఇప్పటికే గిరిజనులు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చారని తగు చర్యలుతీసుకోవాలని కోరారు అని తెలిపారు.

బాలల హక్కులపై సామాజిక చైతన్య వేదిక నిరంతర పోరాటం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : బాలల హక్కుల ప్రజా ధ్వని పేరిట పిల్లల హక్కు ల కోసం సామాజిక చైత న్య వేదిక నిరంతరం పని చేస్తున్నది. ఈ సంస్థ వివిధ జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలను, ప్రజా సంఘాలను సమన్వ యపరిచి పిల్లల హక్కుల కొరకు సామాజిక చైతన్య వేదిక పోరాడు తున్నది. సామాజిక చైతన్య వేదిక ప్రస్తుతం జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులను కలిసి పిల్లల సమస్యలను గురించి తెలిపి, వాటిని పరిష్కరించవలసిందిగా కోరుతూ చైల్డ్ రైట్స్ ఎలక్షన్ మేనిఫెస్టో ను సమర్పిస్తున్నది. ప్రతి పాఠశాలకు ఇద్దరు టీచర్లు, సరైన మౌలిక వసతులు, ఫ్రీ బస్ పాస్ లు, పిల్ల లందరూ బడిలోనే ఉండి వారి చదువును కొనసాగించి, చిన్నత నంలో హింసకు, పనికి దూరంగా ఉండేలా చేయడం, పిల్లలు శారీ రకంగా బలంగా ఉండడానికి ట్రైనింగ్లు, వీటితో పాటు పిల్లలను లైంగిక వేదింపుల నుండి కాపాడడం, నాణ్యమైన చదువును అందించడం, అమ్మాయిలకు స్యానిటరి నాప్కిన్లు ఫ్రీగా ఇవ్వడం తదితర వాటి గురించి వివరించి పరిష్కరించవలసిందిగా సంస్థ పోరాడుతున్నది. పివిసిఆర్ ఆద్వర్యంలో తిరుపతి జిల్లాలో శ్రీకాళహస్తీ ఎమ్మెల్యే ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థులైన బియ్యపు మధుసూదన్ రెడ్డిని, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కలిసి పిల్లల సమస్యల గురించి తెలియజేసి పరిష్కరించవలెనని కోరింది. ప్రజాప్రతినిధులు కూడా సానుకూలంగా స్పందించి అదికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తా మని హామీ ఇచ్చినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక చైతన్య వేదిక ప్రతినిధులు ప్రభాకర్, శిరీష, రామచంద్ర, సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

పుత్తూరు మున్సిపాలిటీలో రోజమ్మకు జైకొట్టిన జనసేన

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రివర్యులు ఆర్.కె.రోజా సమక్షంలో రాష్ట్ర కాపు సంక్షేమ సేన బలిజ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.గోపి రాయల్, పుత్తూరు మునిసిపల్ జనసేన నాయకులు వైఎస్ఆర్సీపీలో గురు వారం చేరారు. నగరిలోని మంత్రి కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో పుత్తూరు మునిసిపల్ నాయకులు హరి, కె.టి. ప్రసాద్, జయప్రకాశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కాపు సంక్షేమ సేన మరియు బలిజ సేన, పుత్తూరు మునిసిపల్ జనసేన నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సీపీలో చేరారు.పుత్తూరు మున్సిపాలిటీ కి చెందిన జనసేన పార్టీ, కాపు సంక్షేమ సంఘంనకు చెందిన పి.గోపి రాయల్, కె. ఆనంద్ బాబు, టి.వెంకటేశులు, డి.కుప్పయ్య, కె.భాస్కర్,దేశమ్మగుడి వెంకటేశులు, శశికుమార్,ఎం.డి. మునస్వామి సారథి తదితరులు తమ అనుచరులతో వైఎస్ఆర్సీపీలో చేరారు రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో అందించిన సంక్షేమ పరిపాలన మరియు నగరి నియోజకవర్గంలో అభివృద్ధికే ఆదర్శంగా నిలిచిన మంత్రి రోజా నాయకత్వంలో పనిచేయుటకు జనసేన పార్టీకి రాజీనామా చేసి వైస్సార్సీపీలో చేరినట్లు వారు తెలిపారు.పుత్తూరు మున్సిపాలిటీలో రోజమ్మ భారీ మెజారిటీ తీసుకు వస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మా కార్యకర్తను కిడ్నాప్ చేసి మాపై అట్రాసిటీ కేసులా!

విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష గురువారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా టిడిపి నాయకులు హేమద్రి బుధవారం రోజున పట్టణంలోని ఉభేదుల ప్రాంతంలో మహిళా మార్ట్ వద్ద కూల్ డ్రింక్ సేవిస్తుండగా ఆయనను వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు కిడ్నాప్ చేసి వైఎస్ఆర్సిపి జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం ఇంట్లో బంధించి దాడి చేసి నానా ఇబ్బందులు పెట్టడం జరిగిందన్నారు ఈ విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి మా పార్టీ నాయకులు మేము చేరుకోగా మా పార్టీ నాయకులు ఏమాద్రిని వైసీపీ నాయకులు వదిలేయడం జరిగింది మాకు జరిగిన మా పార్టీ నాయకులు ఏమాద్రిని వైసీపీ నాయకులు వదిలేయడం జరిగింది మా నాయకుని కిడ్నాప్ చేయడంపై బాధితుడు ఏమాద్రి మా పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం రోజున 11 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి కిడ్నాప్ అంశంపై వైసీపీ నేతలపై ఫిర్యాదు చేయడం జరిగింది కానీ పోలీసులు మాత్రం బాధితున్ని మా పార్టీ నాయకులు కార్యకర్తలపై ఎన్నికలు కోడ్ అమల్లో ఉన్న వైయస్సార్ పార్టీకి వత్తాసు పలుకుతూ మాపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పోలీస్ స్టేషన్ లోని నిర్బంధించడం జరిగిందన్నారు ఫిర్యాదు చేసిన వారిని ఆలస్య చేసే సందర్భం ఎక్కడైనా ఉందా కానీ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ సీఐ రాఘవరెడ్డి ఇష్టానుసారంగా టిడిపి నాయకులపై కేసులు కట్టడం జరిగిందన్నారు ఇటువంటి అధికారిపై ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కిడ్నాప్లకు పాల్పడుతున్న వైఎస్సార్ పార్టీని నియోజకవర్గ ప్రజలు రాబోయే మే 13న జరిగే ఎన్నికల్లో ఓడించాలని రాష్ట్రంలో గాని ప్రజాస్వామ్యం బ్రతకాలి అన్న రాజ్యాంగం పని చేయాలన్న వైసిపి నాయకులు ఇంటికి పంపాల్సిన అవసరం ఉందన్నారు.

నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

-అభ్యర్థితోపాటు నలుగురికి మాత్రమే అనుమతి

-ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి -ప్రారంభం రోజు ఒక నామినేషన్

-నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రముని

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట పోలీస్ బందోబస్తుతో సర్వం సిద్ధం చేశామని సూళ్లూరుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రముని పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్వో కార్యాలయం చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రిటర్నింగ్ అధికారి చంద్రముని మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించి ఫామ్ వన్ నోటిఫికేషన్ ను విడుదల చేశామని నేటి నుండి 25వ తేదీ వరకు సూళ్లూరుపేట ఆర్వో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫామ్ వన్ నోటిఫికేషన్ ను విడుదల చేశామని నేటి నుండి 25వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు నామినేషన్ కేంద్రానికి పోటీ చేసే అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే అనుమతిస్తామని అభ్యర్థి రెండు ప్రాంతాలకు మించి నామినేషన్లు వేయకూడదని పేర్కొన్నారు. అదేవిధంగా నామినేషన్ వేసే అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి అని రిటర్నింగ్ అధికారి తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు నూతన ఓటర్ లిస్ట్ ఈనెల 25వ తేదీ నుండి అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలు,అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.

శాంతి భద్రత విగాథం కలిగిస్తే కఠిన చర్యలు తప్పు -డీఎస్పీ శ్రీనివాసరెడ్డి
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ గురువారం నుండి మొదలైందని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని విధాల కట్ట విలువైన శాంతి భద్రతలు చేపట్టడం జరిగిందన్నారు. ఎవరైనా శాంతి భద్రతలు విఘాతం కలిగేలా పూనుకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మార్వో గోపాలకృష్ణ మీడియా ఇంచార్జ్ డీటీ గోపిరెడ్డి రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-వెంకటగిరి : ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం నేదురుమల్లి రాంకు మార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం గురువారం ఉదయం డక్కి లి మండలం అమ్మడూరు గ్రామ పంచా యతీ లోని అమ్మడూరు, శివగిరి లో తిరుపతి జిల్లా వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ బోర్డ్ చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ వైస్సార్సీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థినేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ పార్టీ ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డక్కిలి మండల నాయకులు.లిప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి అందాలంటే మరొకసారి జగనన్నను ఆశీర్వదించాలి.ఫ్యాన్ గుర్తు కి ఓటు వేసి వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తిరుపతి జిల్లా పార్ల మెంట్ సభ్యులుగాలి మద్దెల గురుమూర్తి అలాగే జగన్ మోహన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి గా అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు పెట్లూరు జగన్మోహన్ రెడ్డి ,జె సి ఎస్ ఇంచార్జ్ చింతల శ్రీనివాసులు రెడ్డి, అమ్ముడూరు సర్పంచ్ ఈశ్వరయ్య.రాము, మాజీ ఎంపీటీసీ శ్రీరాములు,మాజీ సర్పంచ్ సుబ్బయ్య, జయప్రకాష్, ఆనందయ్య , శ్రీనివాసులు, వెంకటాద్రి , రాజయ్య. వెంకటాద్రి , మాధమల లక్ష్మీనారాయణ రెడ్డ,బండి రమేష్ రెడ్డి, గోవర్ధన్ నాయుడు,వెంకటస్వామి, గడ్డం వాసురెడ్డి, బాలకృష్ణ నాయుడు, మాధవరావు, శ్రీహరి రెడ్డి, పర్చూరు రమేష్ గౌడ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులోని స్థానిక రెండోవ పట్టణంలో గల శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో గురువారం 2023-24వ విద్యా సంవత్సరంలో ఒలంపియాడ్ లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకుబహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులకు తరగతి వారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రైజ్ లు, ఒలింపియాడ్ ఎగ్జామ్స్ లో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రైజ్ లను అందించారు. అదే విధంగా కో కరిక్యులమ్ యాక్టివిటీస్ లలో తైక్వాండో, స్కేటింగ్, చెస్, క్లాసికల్ డ్యాన్స్ భాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు కూడా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, రోటరీ క్లబ్ డైరెక్టర్ సనత్ కుమార్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు సేగు ప్రసాద్, మురళీ నాయుడు, స్కూల్ కరస్పాండెంట్ నవకోటి నాయుడు, అకాడమీ కో-ఆర్డినేటర్ హరి కృష్ణ, అకాడమిక్ డీన్ సునీల్ రాజ్, ప్రైమరీ ఇన్చార్జి సీహజు, సింధూ పాల్గొన్నారు.

మాజీ మంత్రిచే తొలి నామినేషన్ నమోదు

విశాలాంధ్ర- వెంకటగిరి: గురువారం తొలి రోజు నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అవడంతో మాజీ మంత్రి నేదురుమల్లి రాజలక్ష్మమ్మ రాంకుమార్ రెడ్డి తొలి నామినేషన్ను రిటర్నింగ్ అధికారి ధ్యాన చంద్ర కు అందజేశారు.. ఈ నామినేషన్ కు ప్రతి పాదికురాలుగా నామినేషన్ను ఆమె అధికారికి అందజేశారు.

వడదెబ్బపై అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రోజు రోజుకు ఎండ తీవ్రగా అధికంగా ఉండటంతో వడదెబ్బ తగులకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై డాక్టర్ రంజిత్ అవగాహన కల్పించారు. ఎంపేడు సెక్టర్ ఎఫ్‌పిసిలో డాక్టర్ రంజిత్ గురువారం ఉదయం మన్నవరంలో, మధ్యాహ్నం నుండి ముచ్చివోలు విహెచ్‌సి నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిపి, షుగర్, హెచ్‌బి పరీక్షలు చేసి, అవసరమైన వారికి వైద్య చికిత్సలు చేశారు. అలాగే వడదెబ్బ తగులకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఉరందూరు సెక్టార్‌లో డాక్టర్ రాహుల్ ఉదయం కమ్మకొత్తూరు ఎఫ్ఎఫ్‌సి, మధ్యాహ్నం నుండి బొక్కసంపాలెం ఎఫ్‌పిసిలో వైద్య పరీక్షలు చేసి, అవగాహన కల్పించారు.

జలదంకి వెంకటకృష్ణారెడ్డి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మున్సిపాలిటీ ఆర్ముగంనగర్ సచివాలయం, పదో వార్డు, 68వ పోలింగ్ బూత్ పరిధిలో గురువారం నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి తమ పార్టీ కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓట్లను ఫ్యాన్ బటన్ పై నొక్కి, మరల రాజన్న రాజ్యం తీసుకుని రావాలని కోరారు.ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి అత్యంత ప్రీతిపాత్రుడైన తమ అభిమాన శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం సంక్షేమ ఫలాలు పేదల ఇంటి వద్దకే చేరుతున్నాయని, ఇటువంటి అభివృద్ధి మరలా కావాలంటే జగనన్నకే మన ఓటు వేయాలని గృహస్తులను కోరారు. ప్రతి ఇంటి ఇంటి గడప వద్దకు వెళ్లి, పార్టీ ప్రచార పత్రాలను గృహస్థులకు పంచారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో శరవేగంగా జరుగుతున్న, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పేదలపై అత్యంత ప్రేమగల తమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మరలా ముఖ్యమంత్రిగా చేసుకొని, పేదల జీవితాలలో శాశ్వత వెలుగులు నింపుకోవాలని కోరారు. నాయుడుపేట దశ దిశ నిర్దేశికుడు కిలివేటి సంజీవయ్య ని, రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని నాయుడుపేట గడ్డ బి వైసిపి అడ్డా అని నిరూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు,బూత్ కన్వీనర్లు, గృహసారధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల నియమాలు పాటించండి

: తిరుపతి రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్

విశాలాంధ్ర - తిరుపతి : ఎన్నికల నియమ నిబంధనలు పాటించి ఎన్నికలు సజావుగా సాగేందుకు అందరు సహకరించాలని తిరుపతి నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. తిరుపతి అర్బన్ ఎమ్మార్వో కార్యలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో గురువారం తిరుపతి రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్ ఐఏఎస్ మీడియాతో మాట్లాడుతూ ఏప్రిల్ 18 గురువారం నుండి నామినేషన్లు స్వీకరించడం ప్రారంభమైందని, ఈ నెల 25వ తేది వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ పత్రాలు సమర్పించ వచ్చునని తెలిపారు. ప్రభుత్వ సెలవు దినాలు, ఆదివారం నామినేషన్ల స్వీకరణ వుండదన్నారు. 26వ తేది నామినేషన్ పత్రాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. 29వ తేది నామినేషన్లు ఉపసంహరణ వుంటుందన్నారు. ఎస్సీ, ఎస్టి అభ్యర్థులు 5 వేలు, ఇతరులు 10 వేల రూపాయలు నామినేషన్ వేసేటప్పుడు చెల్లించాల్సి వుంటుందన్నారు. మే 13వ తేది ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. నామినేషన్లు స్వీకరించేందుకు తిరుపతి అర్బన్ ఎమ్మార్వో ఆఫిసు కార్యాలయంలో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసామని తెలిపారు. నామినేషన్లు సమర్పించేందుకు అభ్యర్థితో బాటు నలుగురు వచ్చేందుకు మాత్రమే అవకాశం వుందన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని తిరుపతి నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు.

25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరణ

-ఆర్డీవో రవిశంకర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికలకు ఈ నెల 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు శ్రీకాళహస్తి ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఆయన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. అనంతరం రవిశంకర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కమిషను ఆదేశాల మేరకు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మాత్రమే నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. ప్రభుత్వ సెలవు దినాల్లో నామినేషన్లు స్వీకరించమన్నారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థితో కలసి ఐదు మందిని మాత్రమే లోపలకు అనుమతిస్తామన్నారు. అంతకు మించి ఎవరినీ అనుమతించమన్నారు. అభ్యర్థులు కూడా ఇందుకు సహకరించాలని రవిశంకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇక ఈ నెల 26వ తేదీ నామినేషన్ల పరిశీలన కార్యక్రమం ఉంటుందన్నారు. నామినేషన్ల పరిశీలనకు అభ్యర్థి లేదా వారి ప్రతినిధి హాజరు కావచ్చన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 29వ తేదీ చివరి గడువు నిర్ణయించినట్లు రవిశంకర్ రెడ్డి తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ తరువాత పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామన్నారు. ఇక వచ్చే నెల 13వ తేదీన ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామన్నారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి తహసీల్దారు జనార్ధన్ రాజు, ఏర్పేడు తహసీల్దారు ఉదయ్ భాస్కర రాజు పాల్గొన్నారు.

చిత్తూరు అభివృద్ధికి కట్టుబడి ఉంటా

చిత్తూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్

టిడిపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉంటానని చిత్తూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ తెలిపారు. గురువారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి చిత్తూరు టిడిపి అభ్యర్థిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి నామినేషన్ పత్రాలను అందజేశారు. తదుపరి ఆయన విలేకరులతో మాట్లాడితే చిత్తూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయాలన్నదే తన ఆశయమన్నారు. అలాగే నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవలో తప్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాజీ మేయర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో తొలిరోజు
12 మంది నామినేషన్‌లు దాఖలు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తొలిరోజు 12 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. చిత్తూర్ ఎంపీ టిడిపి అభ్యర్థిగా దగ్గు మళ్ళప్రసాదరావు నామినేషన్ దాఖలు చేశారు. పుంగనూరు అసెంబ్లీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా చల్లా రామచంద్రారెడ్డి, చల్లా రోజా రెడ్డి ,కాంగ్రెస్ అభ్యర్థిగా మురళీమోహన్, సోషల్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా అన్వర్ భాష, నగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా భాను ప్రకాష్, గంగాధర్ నెల్లూరు నియోజవర్గం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా ఆర్ గాంధీ ,స్వతంత్ర అభ్యర్థిగా పద్మనాభం, చిత్తూరు అసెంబ్లీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా విజయానంద రెడ్డి ,తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గురజాల జగన్మోహన్. పలమనేరు అసెంబ్లీ స్థానానికి వైసీపీ అభ్యర్థులుగా వెంకటే గౌడ్, పావని లు నామినేషన్లను దాఖలు చేశారు. తొలిరోజు కుప్పం పూతలపట్టు నియోజకవర్గాలకు ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు.

అట్టహాసంగా వెంకటేగౌడ నామినేషన్

- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు పట్టణంలోని ఎద్దుల సంత వీధిలోని ఓం అమ్మవారి అమ్మవారి దేవాలయంలో సతి సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన పలమనేరు నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటే గౌడ పూజానంతరం నామినేషన్ దాఖలు చేసేందుకు భారీ ర్యాలీగా ముందుకు కదలడం జరిగింది. ఈ నామినేషన్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి సారధ్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గణేష్ యాదవ్ ని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తదుపరి వెంకటే గౌడ అశేష జన వాహినితో కలిసి అయ్యాకన్న వీధి, బజార్ వీధి మీదగా జవిళి వీధి నుండి ఎం బి టి రోడ్ మీదుగా టవర్ క్లాక్ వద్ద వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించి తరువాత నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ...పలమనేరు నియోజకవర్గంని అభివృద్ధి పథంలో నడపడంలో వెంకటే గౌడ సఫలికృతమైనందు వలనే సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి వెంకటే గౌడకి రెండవ సారి పలమనేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారు, కావున మీరందరూ ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. పలమనేరు నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ అభ్యర్థి వెంకటే గౌడ మాట్లాడుతూ ....మరొక్కసారి నన్ను ఆశీర్వదించండనీ మాజీ మంత్రి నీ శాశ్వతంగా మాజీ చేస్తాన్నారు. మీ ఆశీర్వాదంతో నేడు పలమనేరు నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, మీరే నా బలం మీరేనా బలగం అందుకే మీ ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ఎన్నికల బరిలో నిలుస్తున్నానని నిండు మనసుతో పెద్దలందరూ ఆశీస్సులను అందించాలని, యువతి, యువకులంతా వారి సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ,బాలాజీ సూపర్ బజార్ కమిటీ అధ్యక్షుడు ఆర్ వి ఎస్ బోస్ , వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సుబ్రమణ్యస్వామి అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

వచ్చే ఆడికృతిక బ్రహ్మోత్సవానికల్లా పనులు పూర్తిచేయాలి

- శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విజ్ఞానగిరిపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సూచంచారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయం విజ్ఞానగిరిపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం అభివృద్ధి పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించి పనులను ఆడికృతిక బ్రహ్మోత్సవానికి పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణానిలో నడి బొడ్డులో ఏర్పాటైన విజ్ఞానగిరి కొండపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు ఇంకా వేగవంతం చేయాలని, స్లాబ్ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. వచ్చే ఆడికృతిక బ్రహ్మోత్సవానికి ఈ యొక్క అభివృద్ధి పనులను పూర్తి చేసుకుంటుందని తెలియజేశారు. సుమారు మూడు కోట్ల రూపాయలుతో ప్లాట్ ఫారం, దానిపైన మండపము పనులు కాంట్రాక్టర్ అత్యంత వేగవంతంగా పనులు చేస్తున్నారు. ఇంకా మరింత వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు తెలియజేశారు. పనులలో నాణ్యత పరిమాణాలు ఎక్కడ కూడా రాజీ పడకుండా పనులను చేస్తున్నారని తెలియజేశారు. కాంట్రాక్టు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్, బాలాజీ, కాంట్రాక్టర్ గుమ్మడి బాలకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు తమిళనాడు వాసులకు సెలవు

- కలెక్టరు ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర-తిరుపతి: తమిళనాడులో శుక్రవారం సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమిళ నాడులో ఓటు హక్కు కలిగి... తిరుపతి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు నేగోషబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్, సెక్షన్- 135బి ఆఫ్ ఆర్.పీ యాక్ట్ 1951 మేరకు సెలవు దినంగా ప్రకటించామని కలెక్టరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. సంబంధిత యాజమాన్యాలు తమ తమ పరిధిలో పనిచేస్తున్న తమిళనాడు కార్మికులు, ఉద్యోగులకు వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

మన్మోహన్ సింగ్ కృషి ఫలితమే శ్రీసిటీ ఏర్పాటు

- మాజీ ఎంపీ చింతామోహన్

విశాలాంధ్ర- సత్యవేడు:మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కృషి ఫలితమే శ్రీ సిటీ ఏర్పాటు అని తిరుపతి మాజీ ఎంపీ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చింతా మోహన్ ఉద్ఘాటించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సత్యవేడులో పర్యటించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలో భాగం గా శ్రీ సిటీ ఆవిర్భవించిందని ఆయన స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన శ్రీ సిటీలో ప్రస్తుతం 60 వేల మంది సత్యవేడు ప్రాంతవాసులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. భారతదేశానికి ప్రధాని నరేంద్ర మోడీ చేసింది ఏమీ లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టం ఉందని జోష్యం చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ గాలి వీస్తోందన్నారు ..ప్రధానంగా సత్యవేడులో కాంగ్రెస్కు చల్లటి గాలివీస్తోందని, కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించడం ఖాయమన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ నాయకులు ఐదేళ్లుగా దోచుకున్న డబ్బుతో ఎలాగైనా గెలవాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. టికెట్ దక్కని వాళ్లు ఆ పార్టీ నుంచి ఈ పార్టీలోకి...ఈ పార్టీ నుంచి ఆ పార్టీలోకి మారుతూ అధికారం కోసం తహ తహలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు టిడిపి వైసిపిలను నమ్మేస్థితిలో లేరని కాంగ్రెస్ కి పట్టం కట్టాలని నిర్ణయించుకుని ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీరామచంద్రారెడ్డి , శిఖామణి చల్లదురై, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.